# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

**వార్త**

కడప సోమవారం 4 డిసెంబర్ 2023


## మిచౌంగ్ తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్




రాయచోటి, డిసెంబరు 3, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లాపై మిచౌంగ్ తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ కోరారు. ముఖ్యంగా రైల్వేకోడూరు, రాజంపేట తదితర ప్రాంతాల్లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ కోరారు. ఈదురు గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ సూచన మేరకు అన్నమయ్య జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు మరియు విద్యా సంస్థలకు సోమవారం సెలవు దినంగా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## పేదరికం లేని భారత్ నిర్మించడమే బీజేపీ లక్ష్యం

### :బీజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జయరాములు



### మిచౌంగ్ తుఫాను ప్రభావంతో జిల్లావ్యాప్తంగా వర్షాలు

# గుంజనేరుకు వరద

### 19 మండలాల్లో ఒక మోస్తారు వర్షాలు

### రైల్వేకోడూరులో అత్యధికంగా 6 సెం.మి వర్షం




రాజంపేట అర్బన్, డిసెంబరు 3 ప్రభాతవార్త మిచౌంగ్ తుఫాను ప్రభావంతో అన్నమయ్య జిల్లాలో వర్షాలు కురిశాయి. 20 మండలాల్లో 2 పదున్ల వర్షం కురిసింది. అత్యధికంగా రైల్వేకోడూరులో 6.1 సెం.మి. వర్షపాతం నమోద్వైంది. శేషాచల అడవుల్లో తిరుమలలో పడిన వర్షంతో రైల్వేకోడూరు నియోజకవర్గంలోని గుంజనేరుకు వరద వచ్చింది. ఇంకా 3 రోజులు భారీ వర్షసూచన ఉండడంతో గుంజనేరు పరివాహక రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో వర్షపాతం వివరాలను పరిశీలిస్తే గత 3 రోజుల్లో చిన్నమండెం 23.8, సంబేపల్లె 36.2, టి.సుండుపల్లె 23, లక్కిరెడ్డిపల్లె 13.2, నందలూరు 14.8, పెనగలూరు 23.2, చిట్వేలి 27.6, రాజంపేట 22.8, పుల్లంపేట 34.6, ఓబులవారిపల్లె 18, కోడూరు 68, తంబళ్లపల్లె 12.4, పెద్దమండ ్యం 11.6, కలగడ 16.2, కంభంవారిపల్లె 17.4, పీలేరు 24.4, కలికిరి 24.6, వాల్మీకిపురం 17.4, బి.కొత్తకోట 22.6, మదనపల్లె 17.4 వర్షపాతం నమోదు అయ్యింది. దీంతో కరవు రైతులు ఊరట చెందుతున్నారు. రానున్న 3 రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉండడంతో తుఫానుపై ఆశతో ఉన్నారు.

- గురుకులంలో గంపెడు కష్టాలు
- ఉరుస్తున్న గదులు..
- తడిచిన పుస్తకాలు
- తుఫాను వర్షంతో బిక్కుబిక్కుమంటున్న విద్యార్థులు
- కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు



# సంక్షేమ హాస్టళ్లలో చలి తిప్పలు



ఓబులవారిపల్లె, డిసెంబరు 3, ప్రభాతవార్త: ఓబులవారిపల్లె మండలంలో ఉన్న ముక్కవారిపల్లె బాలుర గురుకుల పాఠశాలలో గంపెడు కష్టాలు అన్న పదాలకు నిలువెత్తు నిదర్శనంగా ఉంది. పాఠశాల గదులు అసభ్యతగా ఉండడంతో పాటు తుఫాను వర్షం కురవడంతో గదులు ఉరుస్తూ ఉండడంతో పాటు పుస్తకాలు తడిసి ముద్దవుతున్నాయి. విద్యార్థులు నిద్రించాల్సిన బెడ్లు సైతం తడిసి గదులలో నడవడానికి కూడా వీలు లేకుండా వర్షపు నీరు రావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా విద్యార్థులు నిద్రించే స్థలం కమిటీ హాలును ఎంచుకొని అక్కడ చేరదీరుతున్నారని సమాచారం ఏది ఏమైనప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రకటనలు ఇస్తున్నప్పటికీ ఓబులవారిపల్లి మండలం ముక్కవారిపల్లె గురుకుల పాఠశాల గదులు తడిసి ముద్ద అవుతున్నాయి. మరో పక్క కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ సరైన భోజన వసతి లేదనే విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని భోజన వసతి, విద్యార్థులు నిద్రించే పడక గదులు, ఫ్యాన్లు, లైట్లు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఆర్‌డిఒ జి.రామక్రిష్ణారెడ్డి



రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 3 ప్రభాతవార్త తుఫాను వస్తున్న సందర్భంలో భారీగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజంపేట ఆర్‌డిఒ రామక్రిష్ణారెడ్డి అన్నారు. ఆదివారం రెడ్డివారిపల్లె బ్రిడ్జి, సూరపురాజుపల్లె బ్రిడ్జి తదితర ప్రాంతాలను తహశిల్దారు రామ్మోహన్, ఆర్ఐ రాజశేఖర్‌లు పర్యటించారు. ముఖ్యంగాభారీఎత్తున వర్షం, వరదలు వస్తే ప్రజలకు అవసరమైన వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, ముఖ్యంగా ప్రజలు కూడా తగు జాగ్రత్తలు పాటించాలని వారు అన్నారు. పూర్తిస్థాయిలో ఇళ్లనుండి బయటకు రాకుండా ఇంటిలోనే ఉండాలని, వర్షం నిలిచిన తర్వాత బయటకు వెళ్లవచ్చుననివారుఆదేశించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఒలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెల్లాల ఆలయ జీర్ణోద్ధరణ

## రూ.3.6 కోట్లు మంజూరు - రాచమల్లు



రాజుపాళెం,డిశంబరు03, ప్రభాతవార్త. మండల పరిదిలోని వెల్లాల పుణ్యకే ్షత్రంలోనిశ్రీసంజీవరాయ స్వామి, శ్రీచెన్న కేశవస్వామి ఆలయాల జీర్ణోద్ధరణకు రూ.3.6 కోట్ల నిధులు మం జూరు అయినట్లు, ఈనెల17 వతేదిన నిర్మా ణనకు భూమి పూజచేయబోతున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రస దరెడ్డి తెలిపారు.వెల్లాల పుణ్యక్షేత్రంలో రధశాల ప్రారంభంనకు విచ్చేసిన సందర్భంగా ఆదివారం నిర్వహించిన సమావేవంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంజనేయస్వామి శ్రీసంజీవరాయస్వామిగా వెలసిన పుణ్యక్షేత్రం విశిష్టతను,గొప్పదనంను వివరించారు.ఈక్షేత్రం నుండి తలపెట్టిన ఏకార్యం అయినా విజయవంతం అవుతుందని అన్నారు.రామరావణ సంగ్రామంలో లక్ష్మణుడు మూర్ఛచెందిన సందర్భంగా శ్రీఆంజనేయస్వామి సంజీవనీపర్వతంతో ఇక్కడ కుందూనదిలో సంద్యావందనం ఆచరించిన సందర్భంగా మునిపుంగవులు ఆంజనేయస్వామి ప్రార్థించి కొంతకాలం గడపాలని కోరగా శ్రీరాముడి కార్యదీక్ష కొరకు వెల్లాల,వెల్లాల అని స్వామి పలకటంతో ఈపుణ్యక్షేత్రంనకు వెల్లాల అనేపేరు వచ్చినట్లు తెలిపారు.ఇక్కడ వెలసిన శ్రీసంజీవరాయస్వామి విగ్రహం స్వయంగా పెరిగి గర్భగుడి ఎత్తున ఉండటం విశేషం అన్నారు.మన ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఈపుణ్యక్షేత్రం యొక్క విశిష్టతను తెలిపి జీర్ణోద్ధరణ ఆవశ్యకతను తెలపగా స్పందించి నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే రాచమల్లు తెలిపారు.ఈపుణ్యక్షేత్రం పూర్వకాలంలో గొప్పపేరు ప్రతిష్టలతో,భక్తిశ్రద్దలతో విరాజిల్లిందని ఈజీర్ణోద్ధరణతో పూర్వవైభవంను తెస్తామని తెలిపారు.24వ తేదిన రెండు తెలుగు రాష్ట్రాల భజనపోటీలు నిర్వహించి 15 రకాల గొప్పబహుమతులు అందించనున్నట్లు ఆయన తెలిపారు.గ్రామీణ సంస్కృతి,సాంప్రదాయ పద్దతులు కనుమరుగు కాకుండా భక్తిని పెంపొందించుటకు ఈపోటీలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు.ఈ ఆలయజర్ణోద్దరణ కార్యక్రమంలో అందరు తమవంతు సహకారం అందించి గొప్ప క్షేత్రంలో గొప్ప ఆలయంను నిర్మించుదామని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్కదేవతల ఆలయంలో సతీసమేతంగా పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రామాపురం, డిసెంబరు 3, ప్రభాతవార్త: మండలంలోని సుద్దమల్ల గ్రామం యర్రమరెడ్డిగారిపల్లెలో నూతనంగా నిర్మించిన అక్కదేవతల ఆలయంలో ఆదివారం సతీసమేతంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందించి ఎమ్మెల్యే దంపతులను దుశ్శాలువాలతో సత్కరించారు. అక్కదేవతల కరుణా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు.

### ఎట్టకేలకు పైడిపాలెం రిజర్వాయర్


## రక్షణ పనులకు గ్రీన్ సిగ్నల్

### నిపుణుల కమిటి సిఫార్సులతో

### 4.47 కోట్ల వ్యయంతో జలాశయం భద్రత పనులు

రాజంపేట అర్బన్, డిసెంబరు 3 ప్రభాతవార్త

గత రెండేళ్లుగా అనుమతుల కోసం వేచి చూస్తున్న పైడిపాళెం రిజర్వాయర్ రక్షణ, భద్రత పనులకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నిపుణుల కమిటి సిఫార్సులను అమలు చేసేందుకు అనుమతిని ఇచ్చింది. ఈ మేరకు జలవనరులశాఖ పైడిపాలెం రిజర్వాయర్ రక్షణ పనులు చేపట్టేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా జలవనరులశాఖ గాలేరు - నగరి సుజలస్రవంతి సూపరింటెండెంట్ ఇంజనీరు మల్లికార్జునరెడ్డి టెండరు ఉత్తర్వులను జారీ చేశారు. భారీ వరదలతో పైడిపాలెం రిజర్వాయర్ పక్కనే కొండ భాగం వద్ద దెబ్బతింది. దీనికితోడు డెలివిరి సిస్టమ్‌లో నీరు లీకేజి అవుతోంది. రిజర్వాయర్ భద్రతకు ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. ఆందోళనకరమైన అంశమని స్థానిక ఇంజనీర్లు జలవనరులశాఖ ఇంజనీర్ చీఫ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ప్రభుత్వం పైడిపాళెం రిజర్వాయర్ రక్షణ, భద్రత, నీటి లీకేజిని అరికట్టేందుకు నిపుణుల కమిటీని నియమించింది. నిపుణుల కమిటి ప్రాజెక్టును పరిశీలించి దెబ్బతిన్న కొండభాగంలో కర్టెన్ గ్రౌటింగ్ పనులు చేపట్టాలని సూచించింది. భద్రత పనులను సిఫారస్సు చేసింది. ఈ మేరకు నిపుణుల కమిటి సిఫార్సుల ప్రకారం జలవనరులశాఖ పైడిపాలెం రిజర్వాయర్‌లో 5.875 టిఎంసిల నీరు నిల్వ చేసింది. ఈ సమయంలోనే ఈ లోపాలన్ని బయట పడడంతో రక్షణాత్మకంగా పనులు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు 4.40 కోట్ల వ్యయంతో పనులు చేపట్టేందుకు జలవనరులశాఖ టెండర్లు పిలిచింది. టెండర్ల ప్రక్రియ ఈ నెలాఖరులోగా ముగియనుంది. z



# కాఖీలే కామాంధులు..

## లైంగిక వేధింపులే వాళ్ల విధులా..?

రాజంపేట, డిసెంబరు 3, ప్రభాతవార్త: కామాంధులను అణగదొక్కి సంఘ విద్రోహ శక్తులపై కొరఢా ఝుళిపి ప్రజలకు అండగా రక్షక భటులుగా ఉండాల్సిన కాఖీ పోలీసులే కామ పిశాచాలుగా మారి సాయం కోసం వెళ్లిన మహిళలపై రాక్షసుల్లా ప్రవర్తించి లైంగిక వేధింపులకు పాల్పడున్న కాఖీలను చూస్తే రాక్షసులనే అనుకోవడంలో ఏమాత్రం సందేజం లేదని చెప్పవచ్చు. వివరాల్లోకి వెళ్తే అన్నమయ్య జిల్లా, రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పోలీసు స్టేషన్‌లో పోలీసుల చేతిలో లైంగిక వేధింపులకు అనేక మంది మహిళలు సాయం కోసం వెళ్లి బాధితురాళ్లుగా మిగిలిన సంఘటనలు అనేకం అని చెప్పవచ్చు. అయితే ఇలాంటి సంఘటన పట్ల పై స్థాయి అధికారుల చర్యలు అంతగా లేకపోవడంతోనే కాపాడాల్సిన కాఖీలు కామాంధులుగా మారి మహిళల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. వీరి వలన కొన్ని కుటుంబాల మధ్య విబేధాలు ఏర్పడి విడాకుల వరకు వచ్చినట్లు సమాచారం. అందరిని కాఖీలే భయపెట్టడంతో వీరిని బయట పెట్టే వారు లేకపోవడం వల్ల వీరి ఆగడాలకు అడ్డూ అదుపు లేనట్లు తెలుస్తోందది. ఇలాంటి పరిరిస్థితుల్లో గత రెండు నెలల క్రితం ఓబులవారిపల్లె మండలం పోలీసు స్టేషన్‌కు సాయం కోసం వెళ్లిన పేరూరు దుర్గమ్మ అనే మహిళపై హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ లైంగిక వేధింపులకు పాల్పడిన సంఘటన రెండు నెలల తరువాత ఆలస్యంగా గత శుక్రవారం ఓబులవారిపల్లె మండలంలోని చిన్న ఓరంపాడు పంచాయతీ వీవర్స్ కాలనీ బాధితురాలు బయట పెట్టింది. దీంతో అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు తక్షణమే స్పందించి హెడ్ కానిస్టేబుల్ భాస్కర్‌ను సస్పెండ్ చేశారు. ఈయన లైంగిక వేధింపులకు సహకరించిన మహిళా కానిస్టేబుల్ రేవతిపైన కూడా ఎస్పీ చర్యలు తీసుకునే అవకాశాలు కనబడుతున్నట్లు తెలుస్తోంది. పోలీసు స్టేషన్లకు సాయం కోసం వచ్చే మహిళల ఫోన్ నెంబర్లు పోలీసులు తీసుకొని సమయం కాని సమయాలల్లో ఫోన్లు చేసి సాయం చేస్తాం తమ కోర్కెలు తీర్చాలని లైంగిక వేధింపులు చేస్తున్నట్లు తెలుస్తోంది. కామాంధుల వ్యవహారాలు స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు తెలిసినప్పటికీ తెలియనట్లు వ్యవమరించి కళ్లు మూసుకొని కూర్చుంటున్నట్లు సమాచారం. ప్రస్తుత అన్నమయ్య జిల్లా ఎస్పీ మాదిరి గతంలో ఉన్న అధికారులు చర్యలు చేపట్టకపోవడం వల్లే రౌతు మెత్తదైతే గుర్రం మూడు కాళ్లపై నడుస్తుందన్న చందంగా కాఖీలు చట్టాన్ని మరిచి కామాంధులుగా మారారన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఎస్పీ జిల్లాలోని పోలీసు స్టేషన్లపై ప్రత్యేక నిఘా పెట్టి పోలీసుల వ్యవహారశైలిని పసిగట్టి సాయం కోసం వెళ్లిన బాధిత మహిళలకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

## మిచౌంగ్ తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తహశిల్దారు శిరీష



చిట్వేలి, డిసెంబరు 3 ప్రభాతవార్త
మిచౌంగ్ తుఫాను ప్రభావం అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, రైల్వేకోడూరు ప్రాంతాల్లో అధికంగా ఉండడం వల్ల చిట్వేలి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశిల్దారు మండల శిరీష ఆదివారం పత్రికా ప్రకటనలో తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సోమవారం విద్యాసంస్థలకు, కళాకాశాలకు ప్రభుత్వం సెలవు ప్రకటించిందని తెలిపారు. మండల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ విపత్తును ఎదుర్కోవాలని సూచించారు.

## పేదరికం లేని భారత్ నిర్మించడమే బీజేపీ లక్ష్యం :బీజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జయరాములు





బద్వేలు ,డిసెంబర్ 3 ప్రభాతవార్త : దేశ వ్యాప్తంగా పేదరికాన్ని పారదోలడమే లక్ష్యంగా బీజేపీ పనిచేసో ందని మాజీ ఎమ్మెల్యే జయ రాములు పేర్కొన్నారు. ఆదివారంమండలంలోని ఉప్పతి వారిపల్లె, చింతలచెరువు, పుట్టాయపల్లె, రాజుపాళెం, తిప్పనపల్లె, తిరువెంగళాపురం పంచాయతీలలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను చేపట్టిందని, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అభివృద్ధి భారత్‌ను నిర్మించడంలో భాగంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు పీఎం విశ్వకర్మ, కౌశిక్ యోజన మరియు ఆయుస్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్డుల పంపిణీ, గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సరఫరా, అక్క చెల్లెమ్మలకు ఉజ్వల యోజన , రైతుకు సబ్సిడీతో డ్రోన్స్ సరఫరా, భూసార పరీక్షలు ఇలా చెప్పుకుంటూ పోతే అనే క పథకాలు ప్రవేశపెట్టి పేదల జీవితాలలో వెలుగులు నింపిందన్నారు. ముఖ్యంగా నూతనంగా ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ కౌశిక్ యోజన ద్వారా నిరుద్యోగ యువత దరఖాస్తు చేసి ప్రయోజనం పొందుచున్నారని ఇందులో భాగంగా డ్రైవింగ్ సమయంలో రోజుకు రూ.500లు చొప్పున , డ్రైవింగ్ అయిన తర్వాత రూ.2లక్షల నుంచి వారి అసరానికి బ్యాంకుల నుంచి రుణ సదుపాయం పొందవచ్చున్నారు. ఈ పథకానికి కమ్మ, కుమ్మరి, వడ్రంగ, కుట్టుమిషన్ వమిళలు, పూలమాలలు అల్లేవారు, తదితరులు అర్హులని తెలియజేశారు. ప్రతి పేదల అభివృద్యేయంగా ప్రధాని ఇలాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఫారం-6,7,8కు సంబంధించి 1540 దరఖాస్తులు వచ్చాయి ఈఆర్వో గోపాలకష్ణ



పీలేరు, డిసెంబరు 03 ప్రభాతవార్తః
పీలేరు నియోజకవర్గ పరిధిలో 1540 దరఖాస్తులు వచ్చాయని ఈఆర్వో గోపాలకష్ణ తెలిపారు. ఆదివారం ఓటర్ల జాబితా ప్రత్యేక శిబిరంనిర్వహించారు. ఈశిబిరంలోఫారం- 6,7,8 కుసంబంధించిఫారం-6కు సంబంధించి 1106, ఫారం-7కు సంబంధించి172, ఫారం-8కుసంబంధించి 262 దరఖాస్తులు ఆయా కేంద్రాల వద్ద బీఎల్ఓలకుమొత్తం 1540 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు ధనుంజయులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలు



రాయచోటి, డిసెంబరు 3, ప్రభాతవార్త: ప్రతి ఏడాది డైరెక్టరేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ న్యూఢిల్లీ వారు నవంబరు, డిసెంబరు మాసాల్లో ప్రభుత్వ/ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలు ఆదివారం ఉదయం అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా రాయచోటిలో మూడు కేంద్రాలు, రాజంపేటలో మూడు కేంద్రాలు, మదనపల్లెలో 4 కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగాయి. అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జి విద్యాశాఖాధికారి ఎం.ప్రసాద్‌బాబు, రాయచోటిలో ఎన్ఎంఎంఎస్ పరీక్షలు జరుగుతున్న డైట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీ ఉన్నత (బాలికలు) పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి డీఈవో మీడియాతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2,496 మంది విద్యార్థులను కేటాయించగా పరీక్షకు 2413 మంది విద్యార్థులు హాజరయ్యారని 83 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 10 కేంద్రాల్లో జరిగిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, సాంకేతిక లోపాలు తలెత్తకుండా ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



జమ్మలమడుగు, డిసెంబరు 3, ప్రభాతవార్త: జమ్మలమడుగు పార్టీ కార్యాలయంలో ఆదివారం ధర్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న శివాలయానికి రూ.లక్ష విరాళాన్ని ధర్మాపురం గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను ఆ గ్రామ ప్రజలు అభినందించారు.

## జమ్మలమడుగులో కాంగ్రెస్ గెలుపుతో సంబరాలు



జమ్మలమడుగు, డిసెంబరు 3, ప్రభాతవార్త: తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు సందర్భంగా జమ్మలమడుగు గాంధీ విగ్రమం వద్ద సీనియర్ కాంగ్రెస్‌నాయకుడుపాముల బ్రహ్మానందరెడ్డి సంబరాలుజరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కేంద్రతంలోనూ కాంగ్రెస్ గెలుస్తుందని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పేద ప్రజలకు మేలు జరుగుతుందని అన్ని వర్గాల వారు సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నరేంద్రారెడ్డి, శీను తదితరులు పాల్గొన్నారు.

## సిరి వృద్ధాశ్రమంలో నిరాడంబరంగా వ్యవసాయాధికారి పుట్టిన రోజు వేడుకలు



జమ్మలమడుగు, డిసెంబరు 3, ప్రభాతవార్త: జమ్మలమడుగు పట్టణంలోని నాగులకట్టలో ఉన్న సిరి నిరాశ్రయుల వృద్ధాశ్రమంలోని అనాథ వృద్ధులకు ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా వృద్ధులకు పండ్లు, బ్రెడ్డు, బిస్కెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి వెంకట కృష్ణారెడ్డి, ఆయన సతీమని రాధ కలిసి ఆశ్రమంలో ఉన్న అనాథ వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సతీమని రాధ, తన కుమార్తె దివ్యశ్రీ, కుమారుడు నిహాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 3 రాష్ట్రషాల్లో బీజేపీ విజయంతో సంబరాలు



జమ్మలమడుగు, డిసెంబరు 3, ప్రభాతవార్త: నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయ కేతనం ఎగురవేయడంతో మాజీ మంత్రి ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, ఏపీ బీజేవైఎం ఉపాధ్యక్షులు డా.చదిపిరాళ్ల రాజేష్‌రెడ్డి ఆదేశాల మేరకు జమ్మలమడుగు బీజేపీ కార్యాలయం నుంచి ర్యాలీగా 4రోడ్ల కూడలి వరకు వెళ్లి వారికి పూలమాలలు వేసి భారీగా బాణాసంచా పేల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. జమ్మలమడుగు బీజేపీ కన్వీనర్లు కొండయ్య, రాయలసీమ మైనార్టీ మోర్చ ఇన్‌ఛార్జి మహమ్మద్ రఫీ, జమ్మలమడుగు మున్సిపల్ బీజేపీ కౌన్సిలర్లు ఆరు మండలాల అధ్యక్షులు, ఆరు మండలాల ఇన్‌ఛార్జి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రచయితల మహాసభలకు రండి

బద్వేలు ,డిసెంబర్ 3 ప్రభాతవార్త : ఈ నెల 23,24 తేదిలలో కడపలో నిర్వహించే వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం మహాసభలకు బృహత్ ద్వి సహస్ర అవధాని బ్రహ్మశ్రీ డాక్టర్ మాడగుల నాగఫణి శర్మను రావలసినదిగా కోరుతూ రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, ఉపాధ్యక్షులు గానుగపెంట హనుమంతరావులు ఆదివారం ఆహ్వానించారు. కడపలో ఆయనను కలిసి పూలమాలలు, శాలువాతో పుస్తక ప్రసాదంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ దీనిపై సుముఖత వ్యక్తం చేసి ఈ మహాసభలు దిగ్విజయంగా నిర్వహించాలాని ఆకాంక్షించారు.

## తెలంగాణాలో కాంగ్రెస్ గెలుపుతో ఒంటిమిట్టలో సంబరాలు

ఒంటిమిట్టడిసెంబర్3ప్రభాతవార్త: తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాదించడంతో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో సంబరాలు చేశారు. రాజంపేట కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ సభ్యుడు సోమిశెట్టిమనోహర్‌బాబు ఆద్వర్యంలో సంబరాలు చేశారు. ఈసందర్బంగా ఆయన కార్యకర్తలకు, ప్రజలకు స్వీట్ పంఫిణి చేశారు. బారీగా బాణా సంచాకాల్చారు. ఈసందర్బంగాఆయన మట్లాడుతూ తెలంగాణ లో ప్రజలుపాలనకు పట్టం కట్టి దొరల పాలనకు మంగళం పాడారని తెలిపారు. తెలంగాణ లో దొరల ఆవనితి కుటుంబ పాలన కు ప్రజలు విసిగి వేసారి, ప్రగతి భవన్ కోటలు బీటలు వారేలా తీర్పు నిచ్చారాన్నరు. ఈఎన్నికల్లో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, రేవంత్‌రెడ్డిలు చాంపియన్‌లుగా నిలిచి నాయకులను కార్యకర్తలను ఒకే తాటిపైకి తీసుకొచ్చి కాంగ్రెస్‌ను విజయపథం లో నడిపించడం శుభపరిణామం ఆన్నరు. ఈ కార్యకర్తలు, ప్రజలు పాల్గోన్నరు.

## మండలానికి చేరుకున్న శ్రీరాముని అక్షింతలు

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 3, ప్రభాతవార్త: అయోధ్య శ్రీరామ క్షేత్ర తీర్థ ట్రస్ట్ శ్రీరాముని పూజించిన అక్షింతలు దేశంలోని అన్ని జిల్లాలు, మండలాలకు పంపిణీ చేసిన సందర్భంగా ఆదివారం చాపాడు మండలానికి చేరుకున్నాయని అల్లాడుపల్లె దేవాలయాలకు ఊరేగింపుగా తీసుకొని వచ్చిన విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకుడు డా.పెరుగు భవానీ శంకర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యలో భవ్యమైన శ్రీరాముని ఆలయ నిర్మాణం పూర్తయిందని 2024 జనవరి 22 శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరుగుతున్నదని తెలిపారు. రామో విగ్రహవాన్ దర్మ అన్న ధర్మవాణిననుసరించి విశ్వహిందూ పరిషత్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అయోధ్య రామ మందిర నిర్మాణం దిగ్విజయంగా పూర్తయిన సందర్భంగా శ్రీరాముని పవిత్ర అక్షింతలను దేశంలోని అన్ని గ్రామాలకు పంపిణీ తెలిపారు. గ్రామాల్లో అక్షింతలు జనవరి 1 నుంచి 15 వరకు పంపిణీ చేస్తామని వీహెచ్‌పీ జిల్లా నాయకుడు పెరుగు భవానీ శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ మండల ప్రముఖులు విశ్వేశ్వరరెడ్డి, శ్రీకాంత్, సుమన్, ఆలయ పురోహితులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోలింగ్ బూతులను పరిశీలించిన తహసీల్దార్



కలికిరి, డిసెంబరు 3, ప్రభాతవార్త: మండలంలోని పోలింగ్ బూతులను తహసీల్దారు భాగ్యలత పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నమోదుపై ఆరా తీశారు. 2వ తేదీ ఫారం-6, 87, 3వ తేదీ 56 దరఖాస్తులు, అలాగే ఫారం-7 2వ తేదీ 7, 3వ తేదీ 2, ఫారం-8 2వ తేదీ 24, 3వ తేదీ 92 మొత్తం కలిపి 210 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

## నేడే పీలేరులో సర్పంచ్‌ల సమావేశం

కలికిరి, డిసెంబరు 3, ప్రభాతవార్త: పీలేరులో ఈనెల 4వ తేదీ ఉదయం 10 గంటలకు కలికిరి-మదనపల్లె రోడ్డు మార్గంలో ఉన్న మయూరి నాట్య కళామండలి భవనంలో సమావేశం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ సెక్రటరీ ఎ.రెడ్డిరామ్‌లు తెలిపారు. ఈ సమావేశానికి పీలేరు నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీలు, పంచాయతీ ఛాంబర్ సభ్యులు, నాయకులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## శివాలయంలో అయ్యప్ప స్వామి 18వ మండల పడి పూజ



కడప వైద్యవిభాగం, డిసెంబరు 3, ప్రభాతవార్త: కడప నగరం మృత్యుంజయకుంట శివాలయంలో అయ్యప్ప స్వామి 18వ మండల పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు రవిశంకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురుస్వామి, రెడ్డప్పరెడ్డి అధ్యక్షతన పాల్గొన్నారు. అదే విధంగా శనివారం 2వ తేదీ మణికంఠ సేవా సమితి ఆధ్వర్యంలో ఉదయం నుంచి అభిషేకం, ప్రత్యేక పూజలు జరిగాయి. 12 గంటల నుంచి అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం గ్రామోత్సవం అంగరంగ వైభవంగా పురవీధుల గుండా విద్యుత్తు దీపాలతో, మంగళ వాయిద్యాలతో గ్రామోత్సవం జరిగింది.

# బీసీలకు జగన్ అన్యాయం



- టీడీపీ అధికారంలోనే బీసీలకు న్యాయం
- ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడు జగన్
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మాధవిరెడ్డి

కడప వైద్యవిభాగం, డిసెంబరు 3, ప్రభాతవార్త: రాష్ట్రంలో 60% బీసీ కులాల ఓట్లతో గద్దెనెక్కిన జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు తీరని అన్యాయం చేశారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. యాదవ సాధికారిత సమితి అధ్యక్షులు చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్ ఆధ్వర్యంలో నగరంలోని రాజరాజేశ్వరి కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన బీసీల ఆత్మీయ, విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ కులానికి ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఒక్క పైసా విదిల్చలేదని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు జీతాలు, పింఛనుదారులకు పింఛన్లు ఇచ్చేందుకు డబ్బులు లేవన్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టేందుకు జగన్ తిరిగి అప్పులు చేసే పరిస్థితి తప్ప లేదన్నారు. ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడిగా సీఎం జగన్ గుర్తింపు పొందారన్నారు. ఈ ప్రభుత్వంలో యువతకు ఉద్యోగాలు లేక అవస్థలు పడుతున్నారన్నారు. బీసీలు ఐకమత్యంతో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవిరెడ్డిని గెలిపించాలన్నారు. బీసీల సంక్షేమానికి జగన్ 15వేల కోట్లు ప్రకటించి ఆ నిధులు అమ్మఒడికి మళ్లించారని బీసీ సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. అనంతరం వైకాపా నుంచి టీడీపీలో చేరుతున్న చిన్న బాబుకు టీడీపీ కండువా కప్పి మాధవి పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా పూలే చిత్రపటానికి శ్రీనివాసరెడ్డి, మాధవీలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల నాయకులు, మమిళలు పాల్గొన్నారు.

## తెలంగాణ విజయంపై జిల్లా కాంగ్రెస్ పార్టీ హర్షం



కడప వైద్యవిభాగం, డిసెంబరు 3, ప్రభాతవార్త: ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ ఆధ్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాణాసంచా పేల్చి కార్యకర్తలందరూ స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 2024లో జరిగే ఏపీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణారెడ్డి, పటాన్ అలీఖాన్, కుళాయప్ప, హరిప్రసాద్, మామిళ్ల బాబు, మధురెడ్డి, అబ్దుల్ రసూల్, సిద్ధయ్య, గంగయ్య, కోటపాటి లక్ష్మయ్య, లావణ్య, నాగరాణి, సంతోషమ్మ, గౌరీ, రాజు, సుబ్బు, నందిమండలం వెంకట సుబ్బయ్య, నందిమండలం సుశీల్, అఖిల్, గంగయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో విజయ ఢంకా మోగించిన కాంగ్రెస్



కడప వైద్యవిభాగం, డిసెంబరు 3, ప్రభాతవార్త: తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంక మోగించిన సందర్భంగా కడప నగరంలో వన్‌టౌన్ సర్కిల్ వద్ద రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఆరీఫుల్లా ఆధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ ఉపాధ్యక్షులు షేక్ నజీర్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని అందుకున్న సందర్భంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించి దూసుకుపోతుందని త్వరలో జరిగే ఏపీ ఎన్నికలతో పాటు దేశ వ్యాప్తంగా జరిగే ఎంపీ స్థానాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లెం విజయభాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ విజయకేతనం మోగించినందుకు తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు తెలంగాణ ప్రజలు న్యాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలాదేవవి, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు ఆనంద్‌కుమార్, అలెక్స్, సురేష్‌కుమార్, కాంగ్రెస్ కార్యకర్తలు, సాంబశివుడు, రాము, చెన్నకేశవ, రఫీఖాన్, సులోచన, సుబ్బమ్మ, రమాదేవి, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సంక్షేమం మరిచిన జిల్లా యంత్రాంగంతో పాటు అధికార, ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులు

### - వికలాంగుల సంక్షేమం రాష్ట్రష అధ్యక్షులు వంగిమళ్ల రంగారెడ్డి



రాయచోటి, డిసెంబరు 3, ప్రభాతవార్త: ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని అన్నమయ్య జిల్లా అధికార యంత్రాంగంతో పాటు అధికార ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులు మరిచారని ఆదివారం వికలాంగుల సంక్షేమం రాష్ట్ర అధ్యక్షులు వంగిమళ్ల రంగారెడ్డి ఆరోపించారు. ప్రతి ఏడాది కూడా ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వారన్నారు. కనీసం జిల్లా అధికారులకు కూడా ఈ విషయం తెలియదా అని రంగారెడ్డి ప్రశ్నించారు.

## 28వ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా..



కడప కార్పొరేషన్, డిసెంబరు 3, ప్రభాతవార్త: కడప నగరంలో నిర్మాణ పనులు ఊపందుకున్నాయని 28వ డివిజన్ కార్పొరేటర్ షేక్ ఆరీఫుల్లా బాషా పేర్కొన్నారు. 28వ డివిజన్‌ను అన్ని విధానాలు అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆదివారంకడప28వ డివిజన్‌లోని సాతు చెంగన్న వీధిలో రూ.25లక్షల అంచనాతో చేపట్టిన డ్రైన్, సీసీ రోడ్లు నిర్మానం పనులను కార్పొరేటర్ షేక్ ఆరీఫుల్లా బాషా పరిశీలించారు. నాణ్యతతో కూడిన నిర్మాణ పనులు చేపట్టాలని సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ రోడ్డు నిర్మాణానికి నిధులుమంజూరు చేయించిన డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబులకు ధన్యవాదాలు తెలిపారు.

## విజయవంతం నారీ శక్తి సమ్మేళనం..



కడప కార్పొరేషన్, డిసెంబరు 3, ప్రభాతవార్త: యాత్ర నారియస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాం.. స్త్రీలు ఎక్కడ పూజించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చిన్మయారణ్యం ఆశ్రమం స్వామిని శ్రేయానంద, ఆధ్యాత్మికవేత్త నందివాడ అనంతలక్ష్మీ, హైకోర్టు న్యాయవాది సామాజిక కార్యకర్త వవిజయభారతి, రాష్ట్రీయ సేవా సమితి ప్రాంత ఉజ్వలలు అభిప్రాయపడ్డారు. స్త్రీలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ఆదివారం కడప శ్రీలలితా పంచాయతన దేవాలయం చిన్మయ మిషన్ ప్రాంగణంలోని సభా మండపంలో నారీ శక్తి సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో కన్వీనర్లు మాధవీలత, గురులక్ష్మీ, మల్లీశ్వరి, కార్యకర్తలు లక్ష్మీ భవానీ, కల్యాణి, చంద్రకళ, మాధవి, సుప్రజ, కౌసల్య, బిందు, ఇందు, మేఘన, ధృతి, శర్వాణి, జిల్లాలోని పలు ప్రాంతాలను ఇచ్చిన 1600 మంది మహిళలు, మాతృమూర్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఘన విజయంతో ఆంధ్రాలోనూ పుంజుకుంటాం

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీజే గోపాల్‌రెడ్డి

తంబళ్లపల్లె, డిసెంబరు 3, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని భవిష్యత్తులో దేశంలో కాంగ్రెస్ పార్టీ మరో మూరు అధికారంలోకి రావడం ఖాయమని మొన్న కర్ణాటక, నేడు తెలంగాణ, రేపు ఆంధ్రప్రదేశ్‌లో సైతం పాగా వేస్తామని మండల పార్టీ అధ్యక్షుడు సీజే గోపాల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన తెలంగాణ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో తంబళ్లపల్లె క్రాస్ రోడ్డులో పలువురికి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి మండల స్థాయి గ్రామ స్థాయి, బూతు స్థాయిలో కమిటీల ద్వారా ప్రకటిస్తామన్నారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలు, తంబళ్లపల్లె నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు అందరూ కలిసి రావాలని కోరారు.



## రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్



రామాపురం, డిసెంబరు 3, ప్రభాతవార్త: కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం చిట్లూరు పంచాయతీ పాలనగారిపల్లె సమీపంలోని మద్దిరేవుల వంక సమీపంలో అక్రమంగా తరలిస్తున్న 2 ఇసుక ట్రాక్టర్లను ఆదివారం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్రాంచ్ అధికారులు కిశోర్‌కుమార్ వారి సిబ్బంది వెళ్లి వారిపై వారిపై దాడి చేసి ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి రామాపురం పోలీసు స్టేషన్‌లో అప్పగించినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా ఎలాంటి పర్మిట్ లేకుండా పాలన్నగారిపల్లి వంకలో అధికంగా ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తున్నారని ముందస్తు సమాచారం రావడంతో తమ సిబ్బందితో వెళ్లి ఇసుక ట్రాక్టరుపై దాడి చేసి సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## 144 సెక్షన్..

కడప క్రైం, డిసెంబరు 3, ప్రభాతవార్త: కడప నగరం 1వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని ఏడురోడ్ల కూడలి వద్ద కట్టడాన్ని గురించి వివిధ మతాలు, సంస్థలకు చెందిన వ్యక్తులు అభ్యంతరం తెలియజేయడం జరిగింది. అందుకు గాను 7రోడ్ల కూడలిలో నిర్మించే కట్టడంపై ఎటువంటి వ్యక్తులు కానీ, సంస్థలు కానీ ప్రవేశించకుండా 144 సెక్షన్ విధించినట్లు కడప ఎమ్మార్వో తెలిపారు.

## పెండ్లిమర్రిలో గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమం..



పెండ్లిమర్రి, డిసెంబరు 3, ప్రభాతవార్త: మహానంది వ్యవసాయ కళాశాల విద్యార్థులు పెండ్లిమర్రి మండలం పెండ్లిమర్రి గ్రామంలో ఆదివారం గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ భాగస్వామ్య విశ్లేషనాత్మక తులనం (పీఆర్‌ఏ) కార్యక్రమం విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ (వీహె చ్ఏ) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులు మాట్లాడుతూ పీఆర్‌ఏ రైతు సోదరులకు పరిధిని అందిస్తుందని ఒకరి నుంచి ఒకరు తెలీయని విషయం నేర్చుకోవడంలో ఉపయోగపడుతఉందని ప్రేరేపిస్తుందని అదే విధంగా ఈ పద్ధతి అనువర్తనాన్ని అనుమతిస్తుందని పీఆర్‌ఏ పద్ధతులు సంగ్రహాన్ని సఉులభతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెండ్లిమర్రి గ్రామానికి సంబంధించి సామాజిక పటం, చపాతీ రేఖ చిత్రం ప్రదర్శించడం జరిగింది. అదే విధంగా ట్రాన్స్‌ఫాన్సాక్ట్ వాక్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూతులను సందర్శించిన టీడీపీ నాయకులు



ఓబులవారిపల్లె, డిసెంబరు 3, ప్రభాతవార్త: ఓబులవారిపల్లె మండలంలో ఉన్న పోలింగ్ బూతులను ఓటరు లిస్టును ఆదివారం నియోజకవర్గ టీడీపీ నాయకులు మరియు ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథనాయుడు ఆధ్వర్యంలో పోలింగ్ బూతులు పరిశీలించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కల్పించేలా తమ వంతు కృషి చేస్తూ దొంగ ఓట్లు లేకుండా పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరాజు, మాజీ పడ్పీటీసీ రమణయ్య, టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి కుటుంబాన్ని మరోమారు గెలిపించుకుందాం



బి.కొత్తకోట, డిసెంబరు 3, ప్రభాతవార్త: తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిలను మరో మారు తిరుగులేని మెజార్టీతో గెలిపించుకుందామని నియోజకవర్గంలోని వైకాపా నాయకులు శపథం చేశారు. ఆదివారం బి.కొత్తకోట నగర పంచాయతీలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, ఆత్మీయ కలయిక సమావేశం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా చరిత్రలో లేని అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామానికి రోడ్డు, ప్రతి వీధికి సిమెంటు రోడ్డు, తాగునీటి సౌకర్యం, మల్లయ్య కొండ ప్రముఖ ర్యాటక కేంద్రంగా అభివృద్ధి, ముదివేడు ప్రాజెక్టు నిర్మాణం ఇలా చెప్పుకుంటూ పోతే పెద్దిరెడ్డి కుటుంబం తంబళ్లపల్లె ప్రజలకు చేసిన సేవ చిరస్థాయిగా నిలిచిపోతుంద్నారు. మరో మారు ఎన్నికలు రానున్న దృష్ట్యా వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పెద్దిరెడ్డి అభిమానులు సమిష్టి కృషితో పెద్దింరెడ్డి కుటుంబానికి ఘన విజయం సాధించి పెట్టాలని మూకుమ్మడిగా ప్రమాణం చేశారు.

## కాపుపల్లెలో పడిపూజ కార్యక్రమం

### - కార్యక్రమాన్ని జయప్రదం చేసిన భరత్‌కుమార్‌రెడ్డి



ఓబులవారిపల్లె, డిసెంబరు 3, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలంలో మంగంపేట గ్రామంలో కాపుపల్లెలో రాములువారి గుడి వద్ద జరిగిన అయ్యప్పస్వామి పూజా కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు అయ్యప్ప స్వామికి అభిషేక కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా జరిపించారు. ఈ కార్యక్రమానికి 5 మండలాల్లో ఉన్న అయ్యప్ప స్వామి భక్తులు గురువులు మరియు భక్తజనులు రావడం జరిగింది. అయ్యప్ప స్వామి పాటలతో భక్తులు భక్తిశ్రద్ధలతో భజన చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, అదునుకోటయ్య స్వామి, శేఖర్‌బాబు స్వామి, సుగుణాకర్‌రెడ్డి స్వామి, వెంకటరెడ్డి స్వామి, మల్లీ తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస గ్రామాల పరిహారం పంపిణీకి సహకరించిన వారికి కృతజ్ఞతలు

### - వైఎస్ఆర్ఆర్-5 సంక్షేమ సంఘం

ఓబులవారిపల్లె, డిసెంబరు 3, ప్రభాతవార్త: ఓబులవారిపల్లె మండలంలో ఉన్న పునరావాస గ్రామాలైన కాపుపల్లి హరిజనవాడ, అరుంధతీవాడ గ్రామాల ఇళ్లకు పరిహారం పంపిణీ చేయడానికి సహకరించిన ఎండీ వెంకటరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, మరియు మండల నాయకులకు అధికారులకు పేరు పేరునా కృతజ్ఞత అభినందనలు తెలుపుతున్నామని వైఎస్ఆర్ ఆర్ఆర్-5 సంక్షేమ సంఘం నాయకులు కమిటీ సభ్యులు నిర్వాసితుల హక్కుల పరిరక్షణ నాయకులు తెలిపారు. కమిటీ సభ్యులు రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామ పరిరక్షణ అభివృద్ధి కోసం మా హక్కుల కోసం కృషి చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు తెలిపారు. ఆర్ఆర్-5 కోసం పరిహారం కోసం ఎంతగానో శ్రమించి దాదాపు గ్రామాల అభివృద్ధికి పరిహారం రూ.300 కోట్లు ఏపీఎండీసీ ద్వారా నిర్వాసితులకు కుల, మత బేదాలు లేకుండా కృషి చేసిన పెద్దలకు కుల మత బేధాలు లేకుండా కృషి చేసిన పెద్దలకు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి అలియాస్ సతీష్‌రెడ్డి, కౌలూరు సుబ్రమణ్యంరెడ్డి, యానాదిరెడ్డి, రాజారెడ్డి, సురేంద్ర, దేవా, వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భవకు ఊహించని స్పందన



తంబళ్లపల్లె, డిసెంబరు 3, ప్రభాతవార్త: తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భవ కార్యక్రమానికి ఊహించని స్థాయిలో స్పందన వస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ వెంకట రామయ్య తెలిపారు. తంబళ్లపల్లె మండలంలో ప్రభుత్వం ఈ మధ్య చేపట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో మారుమూల గ్రామాల్లో అక్కడికక్కడే వైద్య సేవలు అందిస్తుండగా అక్కడ పరిషాకరం కాని వైద్య సమస్యలు ఆయుష్మాన్ భవ ద్వారా పరిష్కారానికి పేద ప్రజలకు వారధిలా నిలిచిందని ఆయన తెలిపారు. తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో ఆసుపత్రి స్థాయి పెరిగి భవిష్యత్తులో మహిళలకు, పిల్లలకు ఇక్కడే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం చాలా సులువవుతుందన్నారు. ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేసి ప్రతి నిరుపేద రోగి ప్రభుత్వ ఆసుపత్రిలోనే పైసా ఖర్చు లేకుండా మెరుగైన వైద్యం అందించిన నాడే మా వైద్య వృత్తికి సార్థకమన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో నాతో పాటు సహచర డాక్టర్లు, నర్సులు, వైద్య సిబ్బంది సమిష్టిగా కృషి చేస్తున్నారని ఈ సేవ ఇలాగే కొనసాగాలని కోరుకకుంటున్నట్లు చెప్పారు.


## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర రథానికి ఘన స్వాగతం



బి.కొత్తకోట, డిసెంబరు 3, ప్రభాతవార్త: వికసిత్ భారత్ సంకల్ప యాత్ర రథానికి ఆదివారం బయ్యప్పగారి గ్రామ పంచాయతీ శీలంవారిపల్లి, నాయనబావి గ్రామ పంచాయతీలలో ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. ఈ రథానికి డివిజనల్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో శంకరయ్యల ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ 2047 సంవత్సరానికి ప్రపంచంలోనే భారతదేశం అగ్రామిగా నిలవాలని దేశంతో ఈ యాత్ర చేపట్టినట్లు చెప్పారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరైన పథకాలను అన్ని శాఖల అధికారులు ప్రజలకు వివరించారు. ప్రధాని మోదీ సందేశాన్ని గ్రామ సభలో పాల్గొన్న ప్రజలందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఉజ్వల పథకం కింద గ్యాస్ స్టవ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ నరసమ్మ, జడ్పీటీసీ రామచంద్ర యాదవ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### అలుపెరగని మైనార్టీ నాయకులు సలాం మృతి బాధాకరం :

## ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 3 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలో వైసిపికి చెందిన మైనార్టీ నాయకులు ఎస్ఎ సలాం ఆకస్మిక మృతిచెందడం అత్యంత బాధాకరమైన విషయమని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆవేదన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా అనంతరాజుపేట పంచాయతిలోని సలాం ఇంటివద్దకు వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకి అత్యంత విలువైన సేవలను అందజేసి అందరి నాయకులతో సఖ్యత కలిగిన నాయకులు ఎస్ఎ సలాం అన్నారు. ఆయన మృతిచెందడం బాధాకరమని అన్నారు. ముఖ్యంగా ఆయన కుటుంబానికి వైసిపి పార్టీ అండగా ఉంటుందని వారు అన్నారు. సంతాపం తెలిపినవారిలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, క్షత్రియ సంఘం నాయకులు ముప్పాల హేమనవర్మ, కోడూరు మస్తాన్, ముజిబ్, సలీంతో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు, జడ్పిటిసి రత్నమ్మ, షఫి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలన నచ్చక టీడీపీలోకి వలసలు

### - పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి



వేంపల్లె, డిసెంబర్ 03, ప్రభాతవార్త ః రాష్ట్రంలో పిచ్చితుగ్లక్ లాగా జగన్ పాలన ఉండటంతో వైఎస్ఆర్‌సీపీ నుండి టీడీపీలోకి వలసలు వస్తున్నారని పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవీంద్రనాథరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బక్కన్నగారిపల్లెలో టీడీపీ నాయకుడు గణేష్‌నాయక్ ఆధ్వర్యంలో బాబుషూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవీంద్రనాథరెడ్డి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో బక్కన్నగారిపల్లె గ్రామానికి చెందిన గువ్వల నాగసుబ్బయ్య, మురళి, సుధాకర్, దూపాటి మహేష్, కాటమయ్య, శ్రీరాములునాయక్, రవికుమార్, చిన్నబాబు, బండి ప్రసాద్, మహేంద్ర, ఆనందుల్లా, బక్కా మల్లయ్య, రాజగోపాల్‌తోపాటు మరికొన్ని కుటుంబాలు టీడీపీలోకి చేరడంతో బీటెక్ రవీంద్రనాథరెడ్డి వారందరికీ టీడీపీలు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సొంత నియోజకవర్గమైన బక్కన్నగారిపల్లెలో వైకాపా నుండి టీడీపీలోకి 20కుటుంబాలు చేరినట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నట్లు తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలో వైకాపా పట్ల ప్రజల్లో వ్యతిరేకత చాలా ఉందన్నారు. చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడస్తుందనే భావన ప్రజల్లో నెలకొందన్నారు. టీడీపీ పార్టీలోకి రావడం సంతోషంగా ఉందని చెప్పారు. ప్రతి గ్రామంలో కూడా టీడీపీకి సానుకూల పవనాలు ఉన్నట్లు చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల కోరిక మేరకు సెల్‌టవర్ ఏర్పాటు చేయిస్తామని బీటెక్ రవి హామీఇచ్చారు. రాజకీయంగా ఇతర పార్టీలు ముందుకు రాకూడదనే ఉద్దేశంతో కక్ష రాజకీయాలు చేయడంతో పాటు కేసులు పెడుతున్నట్లు తెలిపారు. ఎన్ని కేసులు పెట్టినా టీడీపీ నాయకులు, కార్యకర్తలు భయపడరని తెలిపారు. పులివెందులలో టీడీపీ జెండా ఎగురవేసే విధంగా ప్రతి కార్యకర్త, నాయకుడు సైనికుడిలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి, టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్, మైనార్టి మండల కన్వీనరు తెలంగాణ వలి, మైనార్టి నాయకుడు నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, ఎస్.పి.జయచంద్రారెడ్డి, ఆర్.వి.రమేష్, వెంకట సుబ్బారెడ్డి, అబ్దుల్, మడకా శ్రీనివాసులు, డక్కా రమేష్, మహమ్మద్ ఇనయతుల్లా, నామా వేమకుమార్, పాపిరెడ్డి, ఈశ్వరయ్యతో పాటు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

### ఏపీఎన్ ఆర్టీఎస్ సహకారంతో సురక్షితంగా

## స్వస్థలం చేరిన పఠాన్ కాలేశా సాహెబ్



కడప కార్పొరేషన్, డిసెంబరు 3, ప్రభాతవార్త: బతుకు దెరువు కోసం పఠాన్ కాలేశా సాహెబ్‌కు కువైట్‌కు వెళ్లారని ఏపీఎన్ ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ బీహెచ్ పేర్కొన్నారు. అక్కడ ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించక ఇబ్బందులు పడ్డారన్నారు. మరో వైపు అనారోగ్యం బారిన పడ్డారు. దీంతో స్వదేశం వెళ్లేందుకు అవస్థలు పడ్డారన్నారు. తన మిత్రుల ఏపీ ఎన్ఆర్టీఎస్ రీజనల్ కోఆర్డినేటర్ నాయని మహేష్‌రెడ్డిని కలిశారు. నా ఆరోగ్యం సహకరించడం లేదు ఇండియా వెళ్లడానికి టికెట్ ఖర్చులు కూడా లేవని దయచేసి మానవతా దృక్పథంతో స్వదేశం పంపి ఆదుకోవాలని పఠాన్ కాలేశా సాహెబ్ వేడుకున్నారు. వెంటనే స్పందించి వారు స్వదేశం పంపేందుకు అరవ సుబ్బారెడ్డి, షేక్ దాదాపీర్, షేక్ రహంతుల్లా సహాయంతో గల్ఫ్ ఎయిర్ వేస్‌లో స్వగృహానికి సురక్షితమంగా చేరారని తెలిపారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, ఏపీఎన్ఆర్టీఎస్ గవర్నమెంట్ బాడీ ఛైర్మన్ ఎస్‌బీ అంజాద్‌బాషా, ఏపీఎన్ఆర్టీఎస్ అధ్యక్షులు ఎన్ఆర్ఐ ప్రభుత్వ సలహాదారులు మేడపాటి వెంకట్, సీఈవో హేమలత రాణి, డైరెక్టర్ ఇలియాస్, కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డిలకు పఠాన్ కాలేశా సాహెబ్ ధన్యవాదాలు తెలిపారు.

## మూడు రాష్ట్రషాల్లో కమల వికాసం



కడప కార్పొరేషన్, డిసెంబరు 3, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికలకు ముందు సెమీఫైనల్‌గా భావించే 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 4 రాష్ట్రాల ఫలితాలు వెలువడ్డాయి. ఇందులో బీజేపీ భారీ విజయం దక్కించుకుందని జిల్లా బీజేపీ అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ పథకాల కన్వీనర్ సింగారెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ యాదవ్, లక్ష్మీనారాయణరెడ్డి, కడప నియోజకవర్గం ఇన్‌ఛార్జి. మధుసూదన్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం కడప నగరంలోని బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, కాషాయ జెండా రెపరెపలాడిందన్నారు. మధ్యప్రదేశ్‌లో అఖండ మెజార్టీతో విజయం సాధించినట్లు తెలిపారు. ఇక రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లో కాంగ్రెస్‌ను గద్దె దించి భాజపా అధికారాన్ని చేజిక్కించుకుందన్నారు. రాజస్థాన్‌లో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలిందన్నారు. మూడు దశాబ్దా సంప్రదాయాన్ని పునరావృతం చేస్తూ తాజాగా వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ విజయం సాధించింది. ఇక ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి మధ్యప్రదేశ్‌లో అధికార బీజేపీ అఖండ మెజార్టీతో విజయం సాధించిందన్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ఓడించి బీజేపీ విజయఢంకా మోగించిందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రషం అభివృద్ధి



దువ్వూరు, డిసెంబరు 3, ప్రభాతవార్త: ఏపీని తెదేపా అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతోనే అభివృద్ధి జరుగుతుందని మైదుకూరు తెదేపా ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని భీమునిపాడులో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనతో ప్రజలు విసిగిపోయారని ఎపుడ్పుడు ఎన్నికలు జరిగినా తెదేపా అధికారంలోకి వస్తుందన్నారు. దౌర్జన్యాలు, ఇసుక, మట్టి దోపిడీ జరుగుతోందన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై కేసులు నమోదు చేసి హింసించడం తప్ప అభివృద్ధి లేదన్నారు. గతంలో మైదుకూరు నియోజకవర్గంలో 2సార్లు పోటీ చేసి ఓడిపోయానని మూడో సారి తనను గెలిపించాలని కోరారు. అలాగే తెదేపా మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. భీమునిపాడు గ్రామంలోని రామాంజనేయరెడ్డి, గంగరాజు, పాములేటి, నాగేశ్వరయ్య తదితరులు సుమారు 60 కుటుంబాలు తెదేపాలో చేరారు. వీరందరినీ పార్టీలోకి ఆహ్వానించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, సంజీవ్‌రెడ్డి, హుసేన్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 3ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో విజయం సాధించిన సందర్భంగా పోరుమామిళ్ళ పట్టణంలో, ఆ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ పాలనతో విసిగి వేసారిన తెలంగాణ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ పట్టం కట్టారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ప్రజల్లోకి బలంగా వెళ్లడం శుభపరిణామమని, కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే అది ఖచ్చితంగా నెరవేరుస్తుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ గెలుపుతో ఆంధ్రప్రదేశ్‌లో సైతం ఖాతా తెరిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని, తెలంగాణ కర్నాటకలో మాదిరే ఆంధ్రప్రదశ్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు, ముజాహిద్, సలీం, సోహెల్, అల్తామాష్ తదితరులు పాల్గొన్నారు.

### పెద్ద సంఖ్యలో నిమజ్జనం కార్యక్రమంలో బి.మఠం మహిళలు

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ ప్రభాతవార్త:శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ మంగళవారి అమ్మవారి ఐదు రోజులు పూజలు అందుకొని ఆదివారం నిమజ్జనకు బ్రహ్మంగారిమఠం మహిళలు పెద్దసంఖ్య వెళ్లారు. కార్తీక మాస వనభోజనాలు కూడా అక్కడే చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తులసి, సురేష్‌బాబు, ఉపాధ్యక్షులు వల్లం పిచ్చయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఓటర్ల జాబితా అవకతవకలపై ఫిర్యాదు

నిమ్మనపల్లె, డిసెంబర్ 3 ప్రభాతవార్త:ఓటర్ల జాబితా అవకతవకలపై ఉన్నతాధికారులకు, స్థానిక పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓలకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. ఆదివారం నిమ్మనపల్లె మండలంలోని మాచిరెడ్డిగారిపల్లె, రాచవేటివారిపల్లెలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల జాబితాను ఆయన పరిశీలించారు. జాబితాల్లో 201 బూతుకు సంబంధించి ఓటర్‌లిస్టు, ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన సూత్రాలకు అనుగుణంగా లేదని ఓటర్ లిస్టులో ఓట్లు క్రమ పద్దతిలో కాకుండా ఎక్కడ పడితే అక్కడ ఉన్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జ్ శంకర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### తులసిరెడ్డి ఇంటి వద్ద

## కాంగ్రెస్ సంబరాలు

వేంపల్లె, డిసెంబర్ 03, ప్రభాతవార్త ః తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించడం పట్ల వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం తులసిరెడ్డి ఇంటి వద్ద సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం హర్షణీయమన్నారు. ఈ ఎన్నికల ఫలితం త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలపై ప్రభావం చూపుతుందన్నారు. మొదటి నుండి కూడా తెలుగు రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అన్నారు. ఈ సంబరాలలో కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి, రామక్రిష్ణ, చెన్నకేశవ, ఉత్తన్న, అమర్, ఆరుశేర్ల సుబ్బరాయుడు, బాలం సుబ్బరాయుడు, నామా వినయ్, బద్రి, రాఘవయ్య, రవి, వెంకటేశు, మాస్, తదితరులు పాల్గొన్నారు.



### ఎంపీ చేతుల మీద దివ్యాంగులకు

## బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్స్ పంపిణి



మైదుకూరు డిసెంబర్ 3, ప్రభాత వార్త : మైదుకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఆదివారం నియోజకవర్గంలోని దివ్యాంగులకు ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి చేతులమీదుగా 839 బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్స్, వీల్ చైర్స్, హియరింగ్ ప్యాడ్స్ పంపడం జరిగింది. అనంతరం డీసీయల్ ఫంక్షన్ హాల్ లొ ఏర్పాటు చేసిన సమావేశంలొ పాల్గొన్నారు.ఎమ్మెల్యే రఘురామి రెడ్డి మాట్లాడుతూ (కేంద్ర సాధికారత మంత్రిత్వశాఖ ఎడిఐపి పథకం ద్వారా మరియు ఎంపీ నిధులతో 839 మందికి 77లక్షల రూపాయలతో పరికరాలు సమకూర్చడం జరిగిందన్నారు. ఈ పరికరాలే కాకుండా ఇంకా ఎవరైనా అవసరం ఉండి ఇక్కడకు రానివారు ఉంటే శెట్టిపల్లి నాగిరెడ్డికి గాని, ఆర్డీవోకు గాని అర్జీ మూలకంగా రాసిస్తే నెల లోపల వారికి అందజేస్తామని అన్నారు. జగనన్న ప్రభుత్వం అందరికీ అండగా నిలబడుతుందని దేశంలోని ఏ రాష్ట్రంలో కూడ నెల ఒకటో తారీఖున ఇంటింటికి వచ్చి పెన్షన్ పంచే విధానం లేదని ఈ విధానం ఒక్క జగనన్న ప్రభుత్వంలోనె ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ ఉటుకూరు రఘురామిరెడ్డి, వైస్ మున్సిపల్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పల్లపోతుల కిరణ్మయి, జడ్పిటిసి ఏ.వి సుబ్బారెడ్డి ఆర్డీవో వెంకటరమణ అధికారులు వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మండలానికి చేరుకున్న శ్రీరాముని అక్షింతలు.



మైదుకూరు డిసెంబర్ 3, ప్రభాత వార్త : అయోధ్య శ్రీరామ క్షేత్ర తీర్థ ట్రస్ట్ శ్రీరాముని పూజించిన అక్షింతలు దేశంలోని అన్ని జిల్లాలు, మండలాలకు పంపిణీ చేసిన సందర్భంగా ఆదివారం చాపాడు మండలానికి చేరుకున్నాయని అల్లాడుపల్లె దేవాలయాలకు ఊరేగింపుగా తీసుకొచ్చిన విశ్వ హిందూ పరిషత్ జిల్లా నాయకుడు డా,,పెరుగు భవానీ శంకర్ యాదవ్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యలో భవ్యమైన శ్రీరాముని ఆలయనిర్మాణం పూర్తయిందని 2024 జనవరి 22 శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరగనున్నదని తెలియచేశారు. “రామో విగ్రహవాన్ ధర్మః”అన్న ధర్మవాణిననుసరించి విశ్వహిందూ పరిషత్ ప్రతిష్ఠాత్మకంగ చేపట్టిన అయోధ్య రామ మందిర నిర్మాణం దిగ్విజయంగా పూర్తయిన సంధర్భంగా శ్రీరాముని పవిత్ర అక్షింతలను దేశంలోని అన్ని గ్రామాలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో అక్షింతలు జనవరి 1 నుండి 15 తేదీ వరకు పంపిణీ చేస్తామని విహెచ్పి జిల్లా నాయకుడు పెరుగు భవానీ శంకర్ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో విహెచ్పి మండల ప్రముఖులు విశ్వేశ్వర రెడ్డి, శ్రీకాంత్, సుమన్,ఆలయ పురోహితులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### దివ్యాంగులకు రైల్వే పాసులు



ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు, బధిరులకు రైల్వే పాసులు అందజేశారు. అదే విధంగా కార్యక్రమ లో పాల్గొన్న దివ్యాంగులందరికీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్, రాష్ట్ర బధిరుల సంఘం అధ్యక్షుడు లక్ష్మి కిషోర్, భాష, వెంకటసుబ్బయ్య, భద్రుడు ఎద్దు సుబ్బరాయుడు పవన్ కుమార్, అల్తాఫ్, హనుమంతు తదితర దివ్యా%శీ%గుల పాల్గొన్నారు.

### 3రాష్ట్రాలలో బీజేపీ గెలిచినందుకు సంబరాలు,,



మైదుకూరు డిసెంబర్ 3, ప్రభాత వార్త : మైదుకూరులోని శ్రీకృష్ణదేవరాయలు రాయల్ కూడలి వద్ద భారతీయ జనతా పార్టీ బిజెపి నాయకులు నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తిస్ ఘడ్ రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించిన సందర్భంగా బాణ సంచార పేల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకోవడంజరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు మాట్లాడుతూ మూడు రాష్ట్రాల్లో ఎటువంటి ఉచిత పథకాలు ప్రవేశపెట్టకుండా అఖండ మెజారిటీతో బిజెపిని గెలిపించిన మోడీ నాయకత్వాన్ని ప్రజలంతా నమ్మేరని ప్రజలు భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ పాలనను కోరుకుంటున్నారని ఇప్పటికైనా ప్రజలు యువతరం తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు బిజెపి నాయకులు మాజీ జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, బిపి ప్రతాప్ రెడ్డి ,చంద్రశేఖర్ ,గుర్రప్ప, రామకృష్ణ, రఘునాథ్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామసముద్రంలో కాంగ్రెస్ సంబరాలు



రామసముద్రం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

రామసముద్రం మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం సంబరాలు జరుపుకొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించడం పట్ల స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో దిగువపేట నుంచి చెక్‌పోస్టు వరకు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టపాకాయలు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఏపిలో కూడా విజయం సాధించి రాహుల్‌గాంధీని ప్రధానిగా చూస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఖాదర్‌బాషా, గంగిరెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచిగా గెలవలేని బీటెక్ రవి..
# సీఎంను విమర్శించడమా?

**- రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవడం అవివేకం - పులివెందులలో తెదేపా గెలిస్తే గొంతు కోసుకుంటాం - బీటెక్ రవిపై మండిపడ్డ వైఎస్ఆర్‌సీపీ నేతలు**

పులివెందుల, డిసెంబర్ 03, ప్రభాతవార్త : తన సొంత ఊరిలో సర్పంచిగా కూడా గెలవలని బీటెక్ రవికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదని పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మార్కెట్ కమిటి ఛైర్మన్ గోటూరు చిన్నప్ప, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హాఫీజ్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధర్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. బీటెక్ రవి ఫ్రస్టేషన్‌లో ఏదేదో మాట్లాడుతున్నారన్నారు. అతనికి బాబాయ్, ఇద్దరు సోదరులు ఉన్నారేమో కానీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సొంత రక్త సంబంధీకులు 370మందికిపైగా ఉన్నాన్నారు. అత్మీయులు లక్షల మంది ఉన్నారని, అందరు కలిసి వస్తే మీ కుటుంబం అంతా గాలిలో కలిసి పోతుందన్నారు. పులివెందులలో నూతన కార్యాలయం నిర్మించుకుంటే ఓర్వలేక పోలీసులను ఉపయోగించి బెదిరించారని, జగన్ మగాడు కాదు అనడం అంతా అపద్దం అని, తనపైన ఉన్న కేసుల ప్రకారమే ట్టం తన పని తాను చేసుకుంటూ పోతోంటే కేసుల నుండి తాను చేసిన తప్పుల నుండి తప్పించకోవడానికి తనను కిడ్నాప్ చేసి బెదిఇంచారని డ్రామా డైరెక్టరు సీఎం రమేష్, సుజనాచౌదరిల దర్శకత్వంలో పోలీసులపైన అభాండాలు వేసి పోలీసుల ఆత్మస్థైర్యం దెబ్బతీయాలని చూస్తున్నారని, మీ డ్రామాలు, ప్రజలు ఎవరూ నమ్మరన్నారు. పులివెందులలో తెదేపా గెలిస్తే మేమంతా గొంతు కోసుకుంటాం అన్నారు. నీవు ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఈ నియోజకవర్గానికి ఏమి అభివృద్ధి చేశావో చెప్పాలని, అదే జగన్‌మోహన్‌రెడ్డి ఏమి అభివృద్ధి చేశారో చూపిస్తామని, బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. మీ ప్రభుత ్వంలో నీరు-చెట్టు ద్వారా వేల కోట్లు తిన్నారని, జగన్ ప్రభుత్వంలో అవినీతి లేకుండా అభివృద్ధి చేశామని అన్నారు. నీవు హైదరాబాదు, బెంగళూరు, గోవా, తదితర ప్రాంతాలలో జూదం ఆడుతూ కేసులు నమోదయ్యాయని, కాదు అంటే అంకాలమ్మ గూడూరులోని దేవస్థానంలో ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌలి, కౌన్సిలర్లు కోడిరమణ, పార్నపల్లె కిషోర్, ఓతూరు రసూల్, డేనియల్, రాజేష్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్ పంపిణీ

పీలేరు, డిసెంబరు 03 ప్రభాతవార్తః స్థానిక పంచాయతీ ఆవరణంలో సర్పంచి జీనత్ షఫీ ఒకటవ సచివాయలం పరిధిలో గల వారికి పెన్షన్‌ను సర్పంచి చేతులు మీదుగా అందజేశారు. అలాగే ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికి వలంటీర్లు ద్వారా తమ ఇంటి వద్దకే పెన్షన్లు అందజేశారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఈఓ, శానిటరీ ఇన్స్‌పెక్టర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కంట్రోల్‌రూమ్ ఏర్పాటు

పీలేరు, డిసెంబరు 03 ప్రభాతవార్తః వాతావరణ సంస్థ యొక్క సమాచారం మేరకు తుఫానువలన ఆదివారం, సోమ వారం వర్షాలు అధికంగా పడే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు పీలేరుమండలంకు సంబందించి తహశీల్దారు కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసిఇన్‌చార్జిగాచిన్నఎర్రయ్య వీఆర్వో ను ఇన్‌చార్జిగా నియమించారు. సంప్రదించాల్సినఫోన్‌నెంబరు 970105 6426కు తెలియజేయాలని తహశీల్దారు తెలిపారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో మోనికా రెడ్డి



ప్రొద్దుటూరు డిసెంబర్ 03 ప్రభాతవార్త
ప్రొద్దుటూరు నియోజకవర్గం అమృత నగర్ లో ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జి డా.జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి సతీమణి మోనికా రెడ్డి సోదరి హరిత రెడ్డి, చెన్నమరాజు పల్లె నాగయ్య పల్లెలో టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి లు శనివారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నశ్యం వెంకటసుబ్బయ్య, నాగయ్య పల్లె పెంచల్ రెడ్డి, బాలకృష్ణ, పీరం రామయ్య, వీర, మరిపోయిన ఓబులేసు, గాలం వుత్తమయ్య, శ్రీరాములు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, ప్రొద్దుటూరు రూలర్ మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ ధనరెడ్డి విశ్వనాథ రెడ్డి , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్, సుబ్రహ్మణ్యం, టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## 3 రాష్ట్రాలలో బిజెపి విజయంతో బిజెపి శ్రేణుల సంబరాలు



ప్రొద్దుటూరు డిసెంబర్ 3 ప్రభాతవార్త
గత నవంబర్ 30వ తేదీన జరిగిన నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో మూడు రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో ప్రొద్దుటూరు బిజెపి శ్రేణులు ఆదివారం సంబరాలు చేసుకున్నాయి. మధ్యప్రదేశ్ రాజస్థాన్ ఛత్తీస్గడ్ రాష్ట్రాలలో బిజెపి విజయకేతనం ఎగరవేసిన సంగతి తెలిసిందే ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి జయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రొద్దుటూరు బిజెపి ఇన్చార్జి సుధాకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు జమ్మయ్య, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు రమణయ్య, శివ కళ్యాణి కుమారి, సుధాకర్ రాజు, పరమేశ్వరరావు, బిజెపి నాయకులు శివ నాగిరెడ్డి మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

రైటప్
01పీపీ
పోటీల

## మిట్స్ విద్యార్థులు స్టాన్‌పోర్డ్ విశ్వవిద్యాలయంకు ఎంపిక



కురబలకోట, డిసెంబర్ 3 ప్రభాతవార్త :
మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ చదువుతున్న నలుగురు విద్యార్థులు స్టాన్‌పోర్డు విశ్వవిద్యాలయంవారు ఇన్నోవేషన్ ఫెలోస్ ప్రోగ్రామ్‌కు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు. బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మునితనోజ్ వసంతపల్లె, లోకేష్ అయ్యస్వామి, బిటెక్ సిఎస్ఈలో మూడవ సంవత్సరం చదువుతున్న అమేయ శ్రీకసా, బికెట్ ఎలక్ట్రికల్‌లో మూడవ సంవత్సరం చదవుతున్న ధరణి, వేమూర్తిలు ఎంపికైనట్లు తెలిపారు. ఇన్నోవేషన్ పెలోస్ ప్రోగ్రామ్‌కు 15దేశాల్లోని 68 ఉన్నత విద్యాసంస్థల నుంచి 261మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. అందులో మిట్స్ విద్యార్థులు నలుగురు ఎంపికైనట్లు పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో వారం రోజులుప ఆటు నెదర్లాండ్‌లో ఉండే యూనివర్శిటిలో నజరనిగే కార్యమ్రకంలో పాల్గొంటారని తెలిపారు. ఈ విద్యార్థులను కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ,ప్రిన్సిపాల్ యువరాజ్, సీనియర్ మేనేజర్ విజయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవంలో ఎమ్మెల్యే



గాలివీడు, డిసెంబర్ 3(ప్రభాతవార్త):
గాలివీడు మండలం పేరంపల్లె గ్రామం తాతిరెడ్డిగారిపల్లె వద్ద వీరాంజనేయస్వామి, విజయగణపతి, వాయులింగేశ్వరస్వామి, షిర్డీ సాయిబాబా ఆలయంలో ధర్మకర్తలు తాటిరెడ్డి వినీతారెడ్డి, వెంకట్రామిరెడ్డి గ్రామస్తులు నిర్వహించిన అష్టాదశ వార్షికోత్సవ పూజలలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవంతుడి దయ వల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషణ్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ ఆవుల నాగభూషణ్‌రెడ్డి, మండల జేసీఎస్‌కన్వీనర్ ఖాదర్‌మొహిద్దీన్(ఎస్‌కె), వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, సర్పంచులు ఉమాపతిరెడ్డి, కేశవరెడ్డి, వైసీపీ నాయకులు రమణారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, బట్టి రమణ, వెంకటేష్, రమణారెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయాన్ని ఆకాంక్షిస్తూ సంబరాలు



రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 3 ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల్లో విజయదుందుబి మోగించిన సందర్భంలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన డాక్టర్ అహ్మద్, ఇన్‌ఛార్జి గోశాల దేవి, డాక్టర్ సుబ్రమ ణ్యం, కాంతయ్యలు భారీఎత్తున బాణాసంచ కాలుస్తూకాంగ్రెస్‌జెండాలనుఎగురవేశారు. రాహుల్ జిందాబాద్, ప్రియాంకాగాంధీ జిందాబాద్ అంటూ గంటపాటు బాణాసంచ కాల్చి వారి అభిమానాన్ని కాంగ్రెస్‌పార్టీ నినదించారు
.

## ఓటరు జాబితాలో మరణించిన వారిని తొలగించాలి



గాలివీడు, డిసెంబర్ 3(ప్రభాతవార్త):
మండలంలోని పూలికుంట బోరెడ్డిగారిపల్లె పంచాయతీల పరిధిలోని 222, 223, 224 పోలింగ్ కేంద్రాల్లో మరణించిన వారిని ఓటరు జాబితా నుంచి తొలగించాలని సర్పంచ్ పార్థసారథిరెడ్డి బీఎల్ఓలకు సూచించారు. ఆదివారం బోరెడ్డిగారిపల్లె పోలింగ్ కేంద్రంలో బీఎల్ఓలకు ఓటరు చేర్పు దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మరణించినారు ఓటరు జాబితాలో ఉన్నారని, డబుల్ ఎంట్రీలు, ఊరు వదిలిన వెళ్లిన వారు, ఇతర పోలింగ్‌కేంద్రాల ఓటర్లు ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించిన ముసాయిదా ఓటరు జాబితాలో అలాగేఉన్నాయని అన్నారు. మరణించిన ఇలాంటి ఓటరు జాబితా నుంచి తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఏ నాగేశ్వరరావు,బూత్ ఇంచార్జి టోపీవలిసాబ్, టీడీపీ నాయకులు రామాంజులురెడ్డి, బీఎల్ఓలు భార్గవ(వీఆర్ఓ), మహమ్మద్ సఫాయతుల్లా, వీఆర్ఏ బాబాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## జిబలు చూపిస్తారు... అభివృద్ధిని మరుస్తారు : పంతగాని నరసింహప్రసాద్



రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 3 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాల్లో పూర్తిస్థాయిలో రైల్వేకోడూరు నియోజకవర్గం అభివృద్ధిలో అట్టర్‌ఫ్లాప్ అయ్యిందని, ఎన్నో సంవత్సరాలుగా రెడ్డివారిపల్లె బ్రిడ్జిని ఇదిగో టెండరు అదిగో టెండరు అంటూ కాలయాపన చేసిన సందర్భంలో ఎట్టకేలకు గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు తాత్కాలికంగా వేసిన బ్రిడ్జిపై నీరు వెళ్లడం ఎంతవరకు న్యాయమని, దీనిపై రైల్వేకోడూరు ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు పంతగాని నరసింహప్రసాద్ విమర్శించారు. ఆదివారం ఆయన రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, టిడిపి శ్రేణులతో రెడ్డివారిపల్లె బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా అభివృద్ధి అంటే జిబలు కాదని, అభివృద్ధిని అంటే చిట్వేలి బ్రిడ్జిని చూసి తెలుసుకోవాలని అన్నారు. తెలుగుదేశంపార్టీ హామీ ఇస్తే తప్పక చేసి చూపిస్తుందని, దీనిపై రైల్వేకోడూరు ఎమ్మెల్యే స్పష్టత తెలియజేయాలని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా జిబలు చూపిస్తూ అభివృద్ధిని మరుస్తున్నారని వారు విమర్శించారు. పూర్తిస్థాయిలో అభివృద్ధిని చేసి తనసత్తా ఏందో నిరూపించుకోవాలని ఇప్పటికే రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలకు జిబల మీద స్పష్టత తెలిసిపోయిందని, పలురకాలుగా నియోజకవర్గ ప్రజలు తమలో తామే చర్చించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూని చంద్రయ్య, అమర్, కస్తూరి దినేష్, హరి, రెడ్డివారిపల్లెకు చెందిన యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు అభివృద్ధి నిరోధకుడు వరద

### 25 ఏళ్లలో చేయలేని పారిశుధ్యం 3 నెలల్లో ఎలా మెరుగుపరుస్తావ్

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు డిసెంబర్ 3 ప్రభాతవార్త
ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఏళ్ల రాజకీయ జీవితం 25 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మూడు నెలలలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచవచ్చని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం స్థానిక పోరెడ్డి నరసింహారెడ్డి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి నిరోధకుడిగా భావించి ప్రజలు వరదను ఎన్నికలలో తిరస్కరించిన వైనాన్ని ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఒక రోడ్డును విస్తరించావా కాలువలు ఆధునికరించావా బస్టాండ్ నిర్మించావా కూరగాయల మార్కెట్ తొలగించి తిరిగి నిర్మించగలిగావా? ఏ ఒక్కటైనా అభివృద్ధి కార్యక్రమం చేశావో స్పష్టం చేయాలన్నారు. రైతుల పట్ల మొసలి కన్నీరు కాంచనమే తప్ప వ్యవసాయదారులకు ఏ సహాయం చేశావని ప్రశ్నించారు. కేవలం స్వార్థపూరిత రాజకీయాలతో ప్రత్యర్థి వర్గాలను బలహీనపరచడం లాంటి రాజకీయాలు చేశావు కానీ ప్రజాసేవ చేసిందేమీ లేదన్నారు. తాను రాజకీయాలు చేయలేదని ప్రజాసేవ మాత్రమే చేస్తున్నానని స్పష్టం చేశారు. కేవలం ఉనికి కోసమే వరద తనపై అవినీతి మరకలు అందించే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు. 25 ఏళ్ల కాలంలో పట్టణాన్ని భ్రష్టు పట్టించామని ఆయన విరుచుకుపడ్డారు. ప్రజలకు త్రాగునీరు అందిస్తానని వరద కాలువను మంజూరు చేయించుకుని పూర్తి చేసావా అని ప్రశ్నించారు. అమృత్ పథకం కింద 150 కోట్లతో ప్రజలకు త్రాగునీరు అందించే పథకం పూర్తి చేయకపోగా పథకాన్ని అటకెక్కించావని దుయ్యబట్టారు. వైయస్సార్ పాలనలో పట్టణంలో పనులు పూర్తి చేయలేక అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం వచ్చిన నిధులు వెనక్కు వెళ్లిన ఘనత వరద పాలనలో కాదా అని నిలదీశారు. నియోజకవర్గాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేని వరద అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తనపై విమర్శలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలకు అవసరమైన నూతన కూరగాయల మార్కెట్ బస్టాండ్ నూతన భవన సముదాయం వైయస్సార్ ఇంజనీరింగ్ కాలేజ్ మౌలిక వసతులు పెన్నా నదిపై హై లెవెల్ వంతెన ఎన్నో ఏళ్లుగా తుప్పు పట్టిన త్రాగునీటి పైపులైన్లు మార్చుట దోమల నివారణకు ఐదు ప్రధాన కాలువల ఆధునికరణ లాంటి అభివృద్ధి పనులు కొనసాగుతున్న సంగతిని గుర్తు చేశారు. ఇలాంటి గుర్తుండిపోయే అభివృద్ధి పనులు వరద ఏమి చేశాడో చెప్పగలరా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య బద్ధమైన పనులు ఏ ఒక్కటి చేయని వరద ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే మాటలు మాట్లాడడం అన్నారు. వరద వేషానికి భాషకు మాట్లాడే మాటలకు పూర్తిగా విరుద్ధమని విమర్శించారు. వరద తీరు దుబాయ్ చెట్టును తలపిస్తుందని ఎద్దేవా చేశారు. దుబాయ్ చెట్టు ఏపుగా పెరుగుతుంది కానీ ఆ చెట్టు గాలి పిలిస్తే అనారోగ్యానికి పాలవుతారని గుర్తు చేశారు. కేవలం టిడిపి టికెట్ కోసమే వరద తనపై విమర్శలు చేస్తున్నారని ఇకనైనా మానుకోవాలని ఆయన హితవు పలికారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సిఎం చొరవ చూపాలి

### యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా డిమాండ్



రాజంపేట అర్బన్, డిసెంబరు 3 ప్రభాతవార్త
రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా డిమాండ్ చేశారు. స్థానిక వెంకటేశ్వర కళ్యాణమండపంలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాడు - నేడు పథకం ద్వారా పాఠశాలలో మౌళిక సదుపాయాలను మెరుగుపరిచినప్పటికి నూతన జాతీయ విద్యావిధానం పేరుతో తీసుకొచ్చిన సంస్కరణలు విద్యా రంగానికి విఘాతం కలిగిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రవికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, హేమలత, జిల్లా కోశాధికారి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు రమణయ్య, భాస్కర్‌రెడ్డి, సుధాకర్‌నాయుడు, రమణమూర్తి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చెంగల్‌రాజు, రాజంపేట, మదనపల్లె, పీలేరు, రాయచోటి ప్రాంతాల మండలాలకు చెందిన యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 3 రాష్ట్రాల ఎన్నికల్లో విజయంతో
## రాజంపేటలో బిజెపి నేతల సంబరాలు



రాజంపేట అర్బన్, డిసెంబరు 3 ప్రభాతవార్త
రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించడంతో ఆదివారం రాజంపేటలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడులు సంబరాలు నిర్వహించారు. స్థానిక పాతబస్టాండులో బాణాసంచ పేల్చారు. అలాగే మిఠాయిలు పంచిపెట్టారు. వారు మాట్లాడుతూ మోడి నాయకత్వాన్ని దేశమంతా ఆమోదం తెలుపుతుందని పేర్కొన్నారు. మోడి నాయకత్వం భారత్‌కు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయాదవ్, కార్యదర్శి సంబేపల్లె నరేంద్రరాజు, మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు పోతుగుంట నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు సురేష్‌రాజు, ఒబిసి మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ, రైల్వేకోడూరు అసెంబ్లి కోకన్వీనర్ గాదెల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు



ప్రొద్దుటూరు డిసెంబర్ 3 ప్రభాతవార్త
గత నవంబర్ 30వ తేదీన తెలంగాణకు జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఆదివారం విడుదలైన ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పిఎండి నజీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు కాంగ్రెస్ కార్యాలయంలో ఇంచార్జి పీయండి నజీర్ ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాల వేసి ప్రజలకు మిఠాయిలు పంచుతూ బాణసంచా పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు న్యాయవాది జిలాన్ భాష జిల్లా ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ రఫీ, రామాంజనేయులు , రషీద్ ఖాన్ , భాస్కర్ , ఖాజేపీర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్డీఓ



మదనపల్లె, డిసెంబర్ 3 ప్రభాతవార్త :
మదనపల్లె అర్బన్,రూరల్ మండలాల్లో పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆర్డీఓ ఎంఎస్.మురళి తనిఖీ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2024లో భాగంగా ఎన్నికల సంఘం రెండు రోజులు పాటు నిర్వహించిన స్పెషల్ క్యాంపియన్‌కు రెండవ రోజు ఆదివారం విశేష స్పందన లభించింది. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల జాబితాను, ఓటు నమోదు, మార్పు చేర్పులపై వచ్చిన ధరఖాస్తులను ఆర్డీఓ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు తమ జాబితాలో పేర్లను సరిచూసుకొని మార్పులు, చేర్పులకు ధరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. పోలింగ్ కేంద్రాలను కూడా ఓటర్లకు సౌకర్యార్థంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో ఎలాంటి అసౌకర్యాలు ఉన్నా రాజకీయ పార్టీ నాయకులు, ఓటర్లు తన దృష్టికి తేస్తే సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తహశీల్దార్ మహబూబ్‌చాంద్ కూడా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

## వెలుగుస్కూల్‌లో ఘనంగా వికలాంగుల దినోత్సవం



మదనపల్లె, డిసెంబర్ 3 ప్రభాతవార్త :
పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో ఆదివారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ 3నుంచి 9వ తేది వరకు వెలుగు పాఠశాలలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఆయన30మందికివీల్‌ఛైర్స్,40మందికివినికిడి యంత్రాలు, ఇద్దరికి ట్రైసైకిల్స్, 60మందికి చేతికర్రలు అందజేసేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ లీనాకుమారి,సిబ్బంది పాల్గొన్నారు. చిత్తూరు బస్టాండులో మార్కెట్ మిద్దెపైన చెవిటి, మూగ సంఘం ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్‌చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో సుబద్ర, చలపతి, చంద్రశేఖర్, అధికసంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బదిలీల దినోత్సవం
# వేడుకలు హెలెన్ కిల్లర్ విద్యాసంస్థ




అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హెలెన్ కిల్లర్ విద్యాసంస్థలో సీనియర్ సివిల్ జడ్జ్ బాబా ఫక్రుద్దీన్, సీనియర్ అడ్వకేట్ ప్రభాకర్, హెలెన్ కిల్లర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ దౌలతా ఖాన్ మరియు ప్రిన్సిపల్ మసుద బేగం, విద్యార్థులు ఉపాధ్యాయులు మరియ సిబ్బంది దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి అందులో విజేతలకు సీనియర్ సివిల్ జడ్జిచే బహుమతులు ప్రధానం చేశారు చివరిగా జాతీయగీతం ఆలపించి కార్యక్రమం ముగించారు

## మదనపల్లెలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు



మదనపల్లె, డిసెంబర్ 3 ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంపై ఆదివారం మదనపల్లెలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దఎత్తున సంబరాలు జరిపారు. పట్టణంలోని బెంగుళూరు బస్టాండు ఇందిరాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో బాణసంచాపేల్చి కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా రెడ్డిసాహెబ్ మాట్లాడుతూ తెలంగాణ తరహాలోనే ఏపిలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. 2024 ఎన్నికల్లో ఇటు రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్‌గాంధీ ప్రధానికావడం ఖాయమన్నారు. కర్నాటక, తెలంగాణ ఎన్నికలే ఏపిలో కూడా ప్రభావం చూపుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్‌పార్టీ అధ్యక్షులు సురేంద్రరెడ్డి, నాయకులు ముభారక్, ఎస్‌కె.బాషా, గంగులప్ప, మహబూబ్‌ఫీర్, శరత్‌కుమార్‌రెడ్డి, వై.రవి, మహమ్మద్‌రఫి, తలారి వెంకటరమణ, అలి, అల్లాభక్షు, సయ్యద్, బయ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపుపై నాయకులు విజయోత్సవాలు



మదనపల్లె, డిసెంబర్ 3 ప్రభాతవార్త :
ఐదు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీష్‌గడ్ రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించడం పట్ల ఆదివారం పట్టణంలో బిజెపి నాయకులు బర్నేపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో విజయోత్సవాలు జరిపారు. బెంగుళూరు బస్టాండులో బాణసంచాపేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ ఈకార్యక్రమంలో నాయకులు వర్మా, పూల నాగరాజు, అజంతుల్లాఖాన్, మధుసూదన్, భగవాన్, వేణు, బాలసుబ్రమణ్యం యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాచకులకు బివైఎస్‌చే దుప్పట్లు పంపిణీ



మదనపల్లె, డిసెంబర్ 3 ప్రభాతవార్త :
పట్టణంలోని యాచకులకు, అనాధకులకు బహుజన యువసేన(బివైఎస్)చే దుప్పట్లు పంపిణీ చేశారు. బివైఎస్ వ్యవస్థాపకులు పునిత్‌కుమార్ కుమార్తె ఘనవిరెడ్డి పుట్టినరోజు సందర్బంగా పట్టణంలో ఆర్టీసి బస్టాండు,పలుచోట్ల యాచకులకు అన్నదానంతో పాటు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పునిత్ మాట్లాడుతూ చలి, వర్షాకాలంలో యాచకులకు సరైన దుప్పట్లు సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతుంటారని తన కుమార్తె జన్మదినం సందర్భంగా చిన్నసాయంగా ఈపంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బివైఎస్ నాయకులు సుధాకర్, చిరంజీవి, నాగార్జున, నరేష్, పూర్ణ, తేజ తదితరులు పాల్గొన్నారు.